$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$
Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$
= $\sqrt{36 + 64 + 576}$
= $\sqrt{676}$
= 26 units

**6) Can vector of magnitude zero have non zero components?**
A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,
If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is
$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

**7) What is the acceleration of a projectile at the top of its trajectory ?**
A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

**8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?**
A) Let $|\bar{P}| = 7\ \ |\bar{Q}| = 24$
Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^o$
Magnitude of their resultant,
R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$
R = $\sqrt{7^2 + 24^2 + 2\cdot 7\cdot 24\cos 90^0}$

R = $\sqrt{625}$
R = 25 units

సంగారెడ్డి
ntnews.com ntsangareddy.com

# మెరుగైన వైద్యం కోసమే ఎల్‌వోసీ



లబ్ధిదారులకు ఎల్‌వోసీ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సదాశివపేట :** సీఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన ఎల్‌వోసీ చెక్కులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి, కొండాపూర్ మండలానికి చెందిన ముగ్గురికి రూ.10లక్షలు ఎల్‌వోసీ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దవాఖానలో చికిత్స పొందుతున్న వారికి ముందస్తు వైద్యఖర్చుల కోసం ఎల్‌వోసీ చెక్కులను ప్రభుత్వం మంజూరి చేసిందని తెలిపారు. దీర్ఘకాల వ్యాధులను బాగు చేసుచేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా కార్పొరేట్ స్థాయి దవాఖానలలో మెరుగైన వైద్యం చేయించుకుని ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపవచ్చన్నారు. అర్హులైన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఎంతో మంది ప్రాణాంతక వ్యాధులను బాగు చేసుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్నారని తెలిపారు. ఈ చెక్కులు అందుకున్నవారు సంగారెడ్డి మండలం ఫసల్‌వాడీ గ్రామానికి చెందిన మల్లేశంకు రూ.4.50లక్షలు, సంగారెడ్డికి చెందిన అబ్దుల్ సుభాన్‌కు రూ.2.50లక్షలు, కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎక్కిరి కావ్యకు రూ.3లక్షలు మొత్తం రూ10లక్షలు విలువ చేసే ఎల్‌వోసీ చెక్కులను అందించారు. కార్యక్రమంలో కొండాపూర్ మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఆరుట్ల గ్రామ సర్పంచ్ రాంరెడ్డి, సదాశివపేట పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చిన్న, మైనార్టీ అధ్యక్షుడు ముబీన్, నాయకులు మల్లాగౌడ్, ప్రేమానందం, రాజునాయక్, రాంచందర్, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రార్థన దినంకు తరలిన క్రైస్తవులు



జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**సంగారెడ్డి రూరల్ :** సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన దినం కార్యక్రమానికి స్థానిక క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జెండా ఊపి కార్యక్రామాన్ని ప్రారంభించారు.

పోతిరెడ్డిపల్లి శివారులోని రాక్‌చర్చిలో పాస్టర్ యేసుపాల్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు, మత పెద్దలు వందల సంఖ్యలో ప్రత్యేక ప్రార్థన దినం కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని మతాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. సికింద్రాబాద్‌లో జరగబోయే ప్రార్థన దినం కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులకు చేతిరాతపై పోటీలు



చేతిరాతపై విద్యార్థులకు నిర్వహించిన పోటీలను పరిశీలిస్తున్న ఎంఈవో

**కొండాపూర్ :** మండల కేంద్రమైన కొండాపూర్‌లోని మానవ వనరుల విద్యాకేంద్రంలో శుక్రవారం మండల ఇన్‌చార్జి విద్యాధికారి భీంసింగ్ ఆధ్వర్యంలో 6,7వ తరగతి విద్యార్థులకు చేతిరాతపై తెలుగులో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యూపీఎస్ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశామన్నారు.

మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి యు.శ్రవంతి జడ్పీహెచ్‌ఎస్ మారెపల్లి 7వ తరగతి, సాయిప్రియ జడ్పీహెచ్‌ఎస్ తొగర్‌పల్లి 6వ తరగతి, ఆర్.వకీల్ జడ్పీహెచ్‌ఎస్ గంగారం, 7వ తరగతి, ఎన్.నేహ జడ్పీహెచ్‌ఎస్ కొండాపూర్ 7వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. అనంతరం మండల పరిధిలోని సీతారాంకుంట, దొబ్బకుంట తండాలలోని ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎల్‌ఈపీ/3ఆర్‌లో భాగంగా విద్యార్థులకు బ్లాక్‌బోర్డుపై చతుర్విద ప్రక్రియలు, అక్షరాలు రాయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, సీఆర్‌పీలు ఆనందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2లక్షలతో సీసీ డ్రైన్ పనులు ప్రారంభం



సీసీ డ్రైన్ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ ఈశ్వరమ్మ

**కొండాపూర్ :** మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో శుక్రవారం పంచాయతీ నిధుల నుంచి రూ.2లక్షలతో 6వ వార్డులో సీసీ డ్రైన్ పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ ఈశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ఆరో వార్డులో ఇప్పటి వరకు మురికి కాల్వలు లేనందున పంచాయతీ నిధుల నుంచి ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ప్రభుత్వం పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు నిధులను మంజూరు చేయడం సంతోషకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు జలీల్, వార్డు సభ్యులు నగేశ్, సలావోద్దిన్, నవీన్, నాయకులు జనార్ధన్, నర్సింహులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంపై ముగిసిన శిక్షణ

**కొండాపూర్ :** ఆరోగ్యం ఆనందంగా ఉండాలంటే ధ్యానం చేయడం ఎంతో అవసరం. మండల కేంద్రమైన కొండాపూర్‌లోని పంచాయతీ కార్యాలయంలో కహన శాంతి వనం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రేఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజుల పాటు ధ్యానంపై శిక్షణ కల్పించారు. శుక్రవారంతో ధ్యానంపై ఇచ్చిన శిక్షణ పూర్తి చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధ్యానంతో కలిగే లాభాలను వారికి తెలియజేశారు. 3వ తేదీన ప్రారంభమైన కార్యక్రమం శుక్రవారంతో ముగిసిందన్నారు. ప్రతి రోజు మధ్యాహ్న సమయంలో కొద్దిసేపు ధ్యానం చేస్తే ఆరోగ్యం బాగుంటుందన్నారు. ధ్యానంతో ఆరోగ్యం, ఆనందం కలుగుతుందని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జ్యోతి, మీరాబాయి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంఘం సమావేశం

**సదాశివపేట :** బ్రాహ్మణ సంఘం మండల కమిటీ అత్యవసర సమావేశం గురువారం సాయంత్రం ఏర్పాటు చేశారు. స్థానిక సంగమేశ్వర ఆలయంలో ఆ సంఘం తాలూకా అధ్యక్షుడు నర్సింహారావు కులకర్ణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో సంక్రాంతి పండుగ గురించి చర్చించి తేదీలను ఖరారు చేశారు.

ఈ నెల 13న భోగి, 14న మకర సంక్రాంతి, 15న కనుమ పండుగ జరుపుకోవాలని తెలిపారు. సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మడుగుల సర్వోత్తమశర్మ, అసోసియేట్ అధ్యక్షుడు మనోహరశర్మ, కోశాధికారి శ్యాంరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ, నారాయణరావు, చీఫ్‌విప్ శంకర్‌రావు, సంఘ నాయకులు సత్యనారాయణరావు, విశ్వనాథ్‌జ్యోషి, సురేశ్‌జ్యోషి, రాకేశ్‌జ్యోషి, కరణం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ప్రైవేట్ ఉద్యోగుల సంఘం దశాబ్ది వేడుకలు

**సంగారెడ్డి టౌన్ :** ఈ నెల 7వ తేదీన ప్రైవేట్ ఉద్యోగుల సంఘం దశాబ్ది వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం సహాయకార్యదర్శి సూర్యకుమార్ గౌడ్ తెలిపారు. రేపు హైదరాబాద్‌లోని తెలుగు లలిత కళాతోరణం, నాంపల్లిలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేడుకలకు జిల్లా నుంచి ప్రైవేట్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సమస్యల సాధనకు ఉద్యమించాలి

**సంగారెడ్డి టౌన్ :** బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ఐఖ్యంగా ఉద్యమించాలని బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ప్రశాంత్ యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు వీరన్న నాయి, మొగులయ్య, సీ.నారాయణ, కృష్ణ, రాజు, ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

### బీసీ ఐక్య సంఘర్షణ సమితి పట్టణ అధ్యక్షుడిగా వీరన్న

బీసీ సంఘర్షణ సమితి పట్టణ అధ్యక్షుడిగా ఎం.వీరన్న నాయిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీరన్నకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీరన్న నాయి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రేపు వీరశైవ జంగమ సమాజ ఆత్మీయ సమ్మేళనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీరేశం

**సంగారెడ్డి టౌన్ :** ఈనెల 7వ తేదీన వీరశైవ జంగమ సమాజ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు ఎం.వీరేశం తెలిపారు. శుక్రవారం పట్టణంలో పాత బస్టాండు వద్ద గల బసవేశ్వర మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రోజున ఉదయం 10.00గంటలకు అతిథులకు స్వాగత కార్యక్రమం, శ్రీమఠం కల్యాణయ్య స్వామికి స్వర్ణకంకణ భారతి, ప్రగతి నివేదిక ఉంటుందని తెలిపారు. అనంతరం పదవీ విరమణ పొందిన వారికి సన్మాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్ర జంగమ సమాజం అధ్యక్షుడు రుమాళ్ల విశ్వేశ్వరయ్య పాల్గొంటారని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి శివకుమార్, కోశాధికారి గంగాధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వైద్యనాథ్, ఉపాధ్యక్షులు ప్రకాశ్, సలహాదారుడు సిద్ధయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చిమ్నాపూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి



ఆర్టీసీ డిపో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న చిమ్నాపూర్ గ్రామస్తులు

**సంగారెడ్డి టౌన్ :** కంది మండలం చిమ్నాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయం ఎదుట చిమ్నాపూర్ గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మండల కేంద్రమైన కంది నుంచి చిమ్నాపూర్ గ్రామం రెండు కిలోమీటర్ల దూరం ఉందని, విద్యార్థులు సంగారెడ్డికి రావాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థిని సింధూరెడ్డి, గ్రామస్తులు దుర్గయ్య, భిక్షపతి, నవీన్, శశికళ, సుశీల, నర్సమ్మ, కరుణమ్మ, శమంత తదితరులు పాల్గొన్నారు.

## మోటారు వెహికిల్ యాక్టు సవరణపై ఆర్టీసీ నిరసన

### డీఎం కార్యాలయం ఎదుట ధర్నా

**సంగారెడ్డి టౌన్ :** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా మోటార్ వెహికిల్ యాక్టును సవరించి రాజ్యసభలో ప్రవేశపెట్టినందుకు నిరసనగా ఆర్టీసీ కార్మికులు ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని నూతన బస్టాండు వద్ద డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎంయూ రీజినల్ చైర్మన్ పీఎస్ నారాయణ మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం కార్మికులకు రావలసిన మొండి బకాయిలను ఇవ్వాలని కోరారు.యాజమాన్యం స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనిచో దీర్ఘకాలిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ నవాజ్, కార్యదర్శి కృష్ణారెడ్డి, అడ్వయిజర్ అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇక్బాల్ పాషా, మహమూద్, రత్నం, యాదయ్య, గురురాజ్, స్వరూప, కెకె రెడ్డి, ఎంపి.కుమార్, వైఎస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మహిపాల్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్

ntnews.com ntsangareddy.com



## 89కిలోల ఎండుగంజాయి పట్టివేత

**నారాయణఖేడ్ టౌన్:** గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా రవాణా అవుతున్న ఎండు గంజాయిని కల్హేర్ మండలం కద్పల్ గ్రామ శివారులో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ మహేష్‌కుమార్ వివరాల ప్రకారం... నాగన్‌పల్లి గ్రామానికి చెందిన దూపల్లి అశోక్‌రావు టీఎస్ 15 యూసీ 4260 నెంబర్ ఆటోలో 62 కిలోల ఎండు గంజాయి తరలిస్తున్నారన్నారు. అదే విధంగా ఏపీ 23 ఏజే 6746 హీరోహోండా బైక్‌పై 9 కిలోలు, ఏపీ 23 ఎఫ్ 2810 ప్యాషన్ బైక్‌పై 18 కిలోల ఎండు గంజాయి అక్రమంగా రవాణా అవుతుందని నమ్మ దగిన సమాచారం మేరకు సోదాలు నిర్వహించగా 3 వాహనాల్లో కలిపి 89 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. అదే విధంగా అశోక్‌రావు, గజ్జ గంగొౌడ్, పెద్దగొల్ల యాదయ్యలపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. తనిఖీలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలుడికి మద్యం విక్రయంపై కేసు నమోదు

**నమస్తే తెలంగాణ, నారాయణఖేడ్:** నిబంధనలకు విరుద్ధంగా 21 ఏళ్లలోపు బాలుడికి మద్యం విక్రయిస్తుండగా ఆబ్కారీ టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ సీఐ మహేష్, ఎస్ఐ సూర్యప్రకాశ్‌లు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఖేడ్ పట్టణంలోని బైపాస్‌రోడ్డులోని సేవాలాల్‌చౌక్ సమీపంలో ఉన్న శ్రీసాయి మద్యం దుకాణంలో 15 ఏళ్ల బాలుడికి మద్యం విక్రయించారు. 21 ఏండ్లు పైబడిన వారికి మాత్రమే మద్యం విక్రయించాలని నిబంధనలు ఉన్నప్పటికీ మద్యం యజమానులు మాత్రం అవేమి పట్టించుకోనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆబ్కారీ రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ ఏఈఎస్ పవన్‌కుమార్, సిబ్బందితో కలిసి మద్యం దుకాణం వద్ద మాటు వేయగా 15 ఏండ్ల బాలుడికి మద్యం విక్రయించాడన్నారు. దీంతో అక్కడే ఉన్న ఎక్సైజ్ అధికారులు వారిని పట్టుకుని కేసు నమోదు చేసి రూ.1లక్ష వరకు జరిమానా విధించినట్లు సీఐ, ఎస్ఐలు వివరించారు.

## నేటి నుంచి ఎమ్మార్పీఎస్ శిక్షణా తరగతులు

**కల్హేర్:** జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులకు పలు సమస్యల పరిష్కారాల కోసం శని, ఆదివారాల్లో శిక్షణ తరగతులను నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్‌లో నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా సలహా కార్యదర్శి మ్యాతరీ గంగారాం శుక్రవారం తెలిపారు. డప్పు కొట్టేవారికి, చెప్పులు కుట్టేవారికి ప్రభుత్వం రూ.2వేలు పింఛన్, తదితర పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎబీసీడీ వర్గీకరణపై చర్చించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసేంత వరకు చేపట్టే కార్యక్రమాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు. జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పది విద్యార్థులకు మోడల్ పేపర్స్ పంపిణీ

**నమస్తే తెలంగాణ, నారాయణఖేడ్:** నారాయణఖేడ్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏఐఎంఐఎం హైదరాబాద్ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహినుద్దీన్ 10వ తరగతి విద్యార్థులకు సాలార్ మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ మోడల్ పేపర్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతియేటా సాలార్ మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా గత నాలుగు సంవత్సరాల నుంచి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీంతో విద్యార్థులు మంచి మార్కులు సంపాదించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్స్, నారాయణఖేడ్ ఏఐఎంఐఎం ఇన్‌చార్జి అబ్దుల్‌జలీల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పేర్లు నమోదు చేయాలి

**కంగ్టి:** ఈ నెల 10వ తేదీలోపు అన్ని పాఠశాలల విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కంగ్టి ఎంఈవో ఎన్.మల్లేశం శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఆధార్‌కార్డు నెంబర్లు, తరగతి వివరాలను అందులో పొందుపర్చాలని సూచించారు.

## నేడు నాయీబ్రాహ్మణుల సమావేశం

**కంగ్టి:** మండలకేంద్రమైన కంగ్టి సిద్ధేశ్వరాలయంలో శనివారం మండలస్థాయి నాయీ బ్రాహ్మణుల సమావేశం నిర్వహించనున్నట్లు కంగ్టి మండల నాయీ బ్రాహ్మణ సంఘం బాధ్యులు బాలాజీ, సురేశ్ తదితరులు శుక్రవారం పేర్కొన్నారు. సమావేశానికి నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సురేశ్‌నాయీ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారాం నాయీ, డివిజన్ నాయకులు పండరీకంలు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నాయీబ్రాహ్మణులు హాజరుకావాలన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**మనూరు:** గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మనూరు మండలం బెల్లాపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి(35)కు అప్పులు అధికంగా ఉండడంతోనే గుండెపోటు వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారని, ప్రభుత్వం మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

## ధ్యానంపై అవగాహన

**నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ :** నారాయణఖేడ్ పట్టణంలోని బాలసదనం ఆవరణలో శుక్రవారం ఖేడ్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లకు ధ్యానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో బ్రహ్మాజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ధ్యానం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మనస్సును అదుపులో ఉంచుకోవడం సాధ్యపడుతుందని బ్రహ్మాజీ వివరించారు. ధ్యానంతో అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు.

# విద్యుత్ షాక్‌తో వలస కూలీ మృతి

- పరామర్శించిన పలు సంఘాల నేతలు
- అనాథలుగా మారిన భార్య, పిల్లలు



రోదిస్తున్న ప్రేమ్‌సింగ్ కుటుంబ సభ్యులు

**నారాయణఖేడ్ టౌన్:** బతుకుదెరువు కోసం వలసకు వెళ్లిన ఓ కూలీని విద్యుత్ షాక్ రూపంలో మృత్యువు కబలించింది. నిత్యం కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించే వారి బ్రతుకులో తీరని శోకాన్ని మిగిల్చింది. గత రెండు నెలలుగా చెరుకు కొడుతూ వలసకు వెళ్లిన ఓ కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోవడంతో భార్యాపిల్లలు అనాథలుగా మారారు. వివరాల్లోకి వెళితే... నారాయణఖేడ్ మండలం నాగాపూర్ తండాకు చెందిన వెంకట్‌నాయక్, చాందీబాయిలకు కె.ప్రేమ్‌సింగ్, సర్దార్, రాందాస్, రవిలు నలుగురు కుమారులు, వీరు ప్రతి ఏడాది చెరుకు సీజన్‌లో చెరుకును నరికేందుకు వలసకు వెళ్తుంటారు. ఇదే క్రమంలో నిజాంసాగర్‌లోని మాగి ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రేమ్‌సింగ్‌తో మాట్లాడి మనూరు మండలం తోర్నాల్ గ్రామంలో చెరుకును నరికేందుకు కూలీగా ఉంచారు. ఈ క్రమంలో గురువారం ఉదయం నుంచి చెరుకును నరికి రాత్రి 8 గంటల సమయంలో గ్రామంలో వేసుకున్న గుడిసెకు వెళ్లాడు. గుడిసెలోకి వెళ్లేందుకు తలుపులను పట్టుకోగానే ప్రేమ్‌దాస్‌కు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో అక్కడికక్కడే పడిపోవడంతో చుట్టుపక్కల వారు గ్రహించి వెంటనే నారాయణఖేడ్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. డాక్టర్ పరిశీలించే సరికి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ప్రేమ్‌సింగ్‌కు భార్య స్వరూపాబాయి, కూతురు కరుణాబాయి(7), కుమారులు విక్రమ్(5), గౌతమ్(2)లు ఉన్నారు.

**పరామర్శించిన పలు సంఘాల బాధ్యులు...** విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ప్రేమ్‌సింగ్ కుటుంబాన్ని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు రవిందర్‌నాయక్, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్‌చౌహాన్, బంజారా భేరీ కన్వీనర్ నెహ్రూనాయక్, లంబాడా యువజన సంఘం అధ్యక్షుడు కిషన్, దేవీదాస్, రాజునాయక్, సర్దార్, రామ్లానాయక్, దేవి, తదితరులు పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా, 5 ఎకరాల భూమి, ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



రోదిస్తున్న తల్లి చాందీబాయి



మృతి చెందిన ప్రేమ్‌సింగ్

## తెలుగు దస్తూరీపై విద్యార్థులకు పోటీ



కల్హేర్‌లో తెలుగు దస్తూరీ రాస్తున్న విద్యార్థులు

**నారాయణఖేడ్ టౌన్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలస్థాయి చూచిరాత పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 6, 7వ తరగతికి చెందిన విద్యార్థులు పాల్గొన్నట్లు ఎంఈవో విశ్వనాథ్, ప్రధానోపాధ్యాయులు కే.ఆర్.అశోక్‌కుమార్ తెలిపారు. ఇందులో ప్రథమ బహుమతి పల్లవి జడ్పీహెచ్ఎస్ నారాయణఖేడ్, ద్వితీయ బహుమతి ఎన్.భవానీ జడ్పీహెచ్ఎస్ నారాయణఖేడ్, తృతీయ బహుమతి ఎం.బీ.హరిశ్చంద్రప్రసాద్ జడ్పీహెచ్ఎస్ నారాయణ, చతుర్థ బహుమతి మానస జడ్పీహెచ్ఎస్ సంజీవన్‌రావుపేట్ గెలుపొందినట్లు తెలిపారు. వీరికి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. డివిజన్‌స్థాయిలో 8వ తేదీన, జిల్లాస్థాయిలో 10వ తేదీన ఈ పోటీలు ఉంటాయని వెల్లడించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్ధారెడ్డి, విజయ్‌కుమార్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

**కల్హేర్‌లో...**

**కల్హేర్:** మండలస్థాయి తెలుగు దస్తూరి పోటీలో నాలుగు పాఠశాలలకు చెందిన 24 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు కల్హేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6,7వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి తెలుగు దస్తూరి పోటీని నిర్వహించారు. తెలుగు దస్తూరిలో డివిజన్ స్థాయికి ఎంపిక చేసేందుకు పోటీని నిర్వహించామన్నారు. కల్హేర్, మాసాన్‌పల్లి, మార్డి గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, రాపర్తి ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన 4 విద్యార్థుల చొప్పున పోటీలో పాల్గొన్నారన్నారు. ఎన్. మిత్ర 7వ తరగతి మాసాన్‌పల్లి మొదటి, జె. సవిత 7వ తరగతి రాంరెడ్డిపేట్ రెండవ, పీ. వైష్ణవి 7వ తరగతి మాసాన్‌పల్లి మూడవ, జీ. శిరీష 7వ తరగతి రాంరెడ్డిపేట్ నాల్గవ స్థానంలో ప్రతిభ కనబర్చడంతో నలుగురిని ఎంపిక చేసి డివిజన్ స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**కల్హేర్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి తెలిపారు. ఆర్‌జేడీగా రాజు, డీఈవోగా సావిత్రి, ఎంఈవోగా దివ్యశ్రీ, హెచ్ఎంగా పండరిలు ఒక రోజు విధులను నిర్వర్తించారన్నారు. ఉపాధ్యాయులుగా రమేశ్, కిరణ్, పూజ, సుప్పు, బాబు, రాంకిరణ్, మశ్చేందర్, కృష్ణవేణి, ఉదయ్, లక్ష్మీ, సంధ్య, మంజుల, స్వప్న, అంజలి, సమిత్ర, పింకి, మౌనిక, శ్రీకాంత్, రాజు, మహేశ్, వికాస్‌లు విధులను నిర్వహిస్తూ ఆయా తరగతుల్లో పాఠ్యాంశాలను బోధించారు. అటెండర్‌గా రమేశ్‌లు విధులను నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థుల ప్రతిభను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి పర్యవేక్షించారు.

## డ్రాపౌట్ విద్యార్థులు లేకుండా చూడాలి

**ఎంఈవో నాగారం శ్రీనివాస్**

**మనూరు:** గ్రామాల్లో డ్రాపౌట్ విద్యార్థుల సంఖ్య పూర్తిస్థాయిలో తగ్గించేందుకు ఎస్ఎంసీ సభ్యులు సహకరించాలని ఎంఈవో నాగారం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాగల్‌గిద్ద మండలకేంద్రంలోని ఎస్ఎంసీ చైర్మన్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య మెరుగుపడాలంటే తల్లిదండ్రుల సహకారం ఎంతైనా అవసరమన్నారు. దీంతోపాటు ఎస్ఎంసీ కమిటీ సభ్యులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. పాఠశాలకు మంజూరైన నిధులపై పాఠశాలలో సమావేశాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌పీలు ప్రవీణ్‌కుమార్, ఉదయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ప్రత్యేక బృందం

**మనూరు:** మోర్గి మాడల్ పాఠశాలను రాష్ట్ర మానిటరింగ్ ప్రత్యేక బృందం సభ్యులు రవీందర్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి చూపి ఉత్తీర్ణత శాతం మెరుగుపడేలా చూడాలన్నారు. ఇదివరకు కూడా మోర్గి పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించిన వారిని అభినందించారు. కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ రమేశ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# మరో 140 చెరువులకు నిధులు

సంగారెడ్డి, నమస్తే తెలంగాణ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్‌కాకతీయ పథకం మొదటి, రెండు, మూడోవిడుతల్లో విజయవంతమై రైతులకు అందుబాటులోకి రావడంతో రైతులు సంతోషంతో పంటలు పండించుకున్నారు. ఇంకా జిల్లాలో మిగిలి ఉన్న 880 చెరువులను గుర్తించి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

అందులో భాగంగా ఈ నెల 30వ తేదీన 206 చెరువులకు రూ.39.90 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిన విషయం తెలిసిందే. తిరిగి శుక్రవారం కూడా మరో 140 చెరువులకు రూ.32.82 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. మొత్తం 880 చెరువులలో నాల్గోవిడుతలో భాగంగా 346 చెరువులకు రూ.72.72 కోట్ల నిధులను విడుదల చేసింది. దీంతో జిల్లాలో చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం వేగం పుంజుకోనున్నది. జిల్లాలో మొత్తం 2,820 చెరువులు, కుంటలు ఉన్నాయి. మిషన్ కాకతీయ మొదటి విడుతలో 359 చెరువులను పునరుద్ధరించిన విషయం తెలిసిందే. 359 చెరువులను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయగా అందుకు సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రక్రియ కూడా పూర్తయింది. రెండోవిడుతలో 425 చెరువులకు మంజూరు లభించగా 280 చెరువు పనులు పూర్తయ్యాయి. వచ్చే మార్చి నెలాఖరు వరకు మిగతా పనులు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మూడోవిడుతలో మొత్తం 450 చెరువుల మరమ్మతులకు నిధులు మంజూరు కాగా 60 చెరువు పనులు పూర్తయ్యాయి.

వానకాలంలో చెరువులు పూర్తిస్థాయిలో నిండటంతో రెండు, మూడోవిడుతలోని చెరువుల మరమ్మతు పనులలో జాప్యం జరిగింది. కాగా మూడోవిడుతలో 60 పనులు పూర్తి కాగా మిగతా వాటిని జూన్ నెలాఖరులోగా పూర్తి చేస్తామని నీటి పారుదల శాఖ అధికారి రాములు తెలిపారు. నాల్గోవిడుత కింద మొదటగా రూ.39.90 కోట్లు విడుదల కాగా శుక్రవారం రెండో విడుతగా 140 చెరువులకు రూ.32.82 కోట్లను విడుదల చేసింది. మిగతా వాటికి కూడా త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయని ఆయన తెలిపారు. చెరువుల పునరుద్ధరణలో రాష్ట్రంలో జిల్లా ముందు వరుసలోనే ఉన్నదని, ప్రణాళిక బద్ధంగా పనులు కొనసాగిస్తున్నామని రాములు తెలిపారు.

# నేషనల్ హైవే విస్తరణకు రైతులతో అభిప్రాయ సేకరణ



రైతులతో అభిప్రాయాన్ని సేకరిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి

సంగారెడ్డి టౌన్ : నేషనల్ హైవే విస్తరణకు భూములు కోల్పోతున్న రైతులతో ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సంగారెడ్డి నుంచి వెళ్లే నాందేడ్-అకోలా జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న 7గ్రామాల రైతులతో వారి అభిప్రాయాలను సేకరించారు. భూములు కోల్పోతున్న ఫసల్‌వాడీ, శివ్వంపేట, చెక్రియాల్, తాడ్దాన్‌పల్లి, సుల్తాన్‌పూర్, సరాఫ్‌పల్లి, చౌటకూర్‌లలో రోడ్డు విస్తరణలో 138.35 ఎకరాల భూములను కోల్పోతున్న రైతులకు వారంరోజుల ముందుగానే నోటీసులను అధికారులు జారీచేశారు. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులకు నేషనల్ హైవే అథారిటీ చట్టం-1956 ప్రకారం నష్టపరిహారాన్ని అందిస్తామని అధికారులు తెలిపారు. రైతుల నుంచి ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి నేషనల్ హైవే అధికారులతో కలిసి అభిప్రాయం సేకరించగా రైతులు సామరస్యంగా అంగీకరించినట్లు అధికారులు ప్రకటించారు. భూములు కోల్పోయిన రైతులందరికీ పరిహారం అందించనున్నట్లు తెలిపారు. ఈ అభిప్రాయ సేకరణలో కంది తహసీల్దార్ గోవర్దన్, ఆయా మండలాల వీఆర్‌వోలు, భూములు కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత్ స్వాభిమాన్ ఆవిర్భావ దినోత్సవం



భారత్ స్వాభిమాన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నారం ప్రకృతి రిసార్ట్‌లో యజ్ఞం చేస్తున్న దృశ్యం

గుమ్మడిదల : యోగాతోని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని భారత్ స్వాభిమాన్, పతాంజలి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రావు, మహిళా సభ్యురాలు మంజుశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అన్నారం ప్రకృతి నివాస్ రిసార్ట్‌లో భారత్ స్వాభిమాన్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో యోగాలో శిక్షణ పొందుతున్న స్వాభిమాన్ సభ్యులు పాల్గొన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం లోక కల్యాణార్థం పతాంజలి సభ్యులు యజ్ఞం చేశారు. ఈ క్రతువులో భారత్ స్వాభిమాన్ రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్వాభిమాన్ తరపున రిసార్ట్‌లో యోగా శిక్షణ తరగతులను మూడు నెలల పాటు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే పతాంజలి తరపున ఆయుర్వేదిక్ వైద్యులతో ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. స్వదేశీ వస్తువులను అధికంగా వాడాలని సూచించారు. విదేశీ వస్తువులకు దూరముండాలన్నారు. స్వదేశీ వస్తువుల కొనుగోలు వల్ల స్వదేశానికి ఆధాయం పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను వాడాలన్నారు. ప్రతి రోజు యోగా చేసి సంపూర్ణ ఆరోగ్య దేశంగా తీర్చిదిద్దే బాధ్యత యువతపై ఉందన్నారు. కార్యక్రమంలో కృపాకర్, గోపాలకృష్ణ సంఘం సభ్యులు ఉన్నారు.



తెలంగాణ రాష్ట్ర గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ 2018 క్యాలెండర్, డైరీని కలెక్టర్ మాణిక్యరాజ్ కణ్ణన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జె.సురేశ్, ప్రధాన కార్యదర్శి బి.తుకారాం, కోశాధికారి సుధాకర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు నవాజ్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు విజయరావు, రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్, సురేశ్, బాలయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. – సంగారెడ్డి టౌన్



జిల్లా తెలంగాణ వ్యవసాయాధికారుల సంఘం డైరీని జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్ కణ్ణన్ ఆవిష్కరించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో 2018 సంవత్సరం డైరీతో పాటు క్యాలెండర్‌ను ఆవిష్కరించి సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారిణి శైలజ, సంఘం అధ్యక్షుడు వైద్యనాథ్, జనరల్ సెక్రెటరీ ప్రసాద్, చైర్మన్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. – సంగారెడ్డి రూరల్


## ఎక్సైజ్ ఎస్ఐ సుభాశ్ చందర్‌రావుకు
## ఉత్తమ అధికారిగా అవార్డు

జహీరాబాద్, నమస్తే తెలంగాణ : జహీరాబాద్‌ను గుడుంబా రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడంతో ప్రతిభ కనబరించిన ఎక్సైజ్ ఎస్ఐ. సుభాశ్ చందర్‌రావును ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ అభినందించి ప్రశంసాపత్రం, అవార్డును ప్రదానం చేశారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ సుభాశ్ చందర్‌రావుకు ప్రశంసాపత్రం అందజేశారు. జహీరాబాద్ సర్కిల్ పరిధిలో ఉన్న జహీరాబాద్, మొగుడంపల్లి, కోహీర్, ఝరాసంగం, రాయికోడ్ మండలంలో ఉన్న గ్రామాలు, తండాల్లో దాడులు చేసి గుడుంబా తయారుదారులను చైతన్యం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా అమలు చేయడంతో ఉత్తమ అధికారిగా గుర్తించి అభినందించారు. జహీరాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ సుభాశ్ చందర్‌రావుకు రాష్ట్ర స్థాయిలో అవార్డు రావడంతో పలువురు అభినందించారు.



సుభాశ్‌చందర్‌రావుకు ప్రశంసాపత్రం అందచేస్తున్న దృశ్యం

# జలం పైలం..!




సంగారెడ్డి, నమస్తేతెలంగాణ ప్రధానప్రతినిధి:

జిల్లాలో భూగర్భ జలమట్టం వేగంగా పడిపోతున్నది. ఈ క్రమంలో అందోళన వ్యక్తం అవుతున్నది. గడిచిన నవంబర్ నుంచి డిసెంబర్ నెలాఖరు వరకు అంటే ఒక్క నెలలోనే జిల్లాలో సరాసరి మీటరు లోతుకు జలమట్టం పడిపోయింది. జిల్లా సరాసరి 12.01 మీటర్లుగా ఉండగా కంగ్టిలో 28.045 మీటర్లకు నీటిమట్టం పడిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. నీటి మట్టం పడిపోతున్న క్రమంలో కొత్తగా బోర్లు వేయడంపై అధికార యంత్రాంగం నిషేధం విధించింది. బోర్లు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న క్రమంలో ఆటోస్టార్టర్ల తొలగింపుపై కూడా చర్చ జరుగుతున్నది. స్టార్టర్లు తొలగించని క్రమంలో జలమట్టం మరింత వేగంగా తగ్గిపోనున్నదని భూగర్భజల శాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా స్ప్రింక్లర్లు, డ్రిప్ సాగుపై రైతులు దృష్టి సారించాలని, ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించాలని అధికారులు కోరుతున్నారు. ఇదిలాఉండగా అమీన్‌పూర్ మండలంలో కేవలం 2.26 మీటర్ల వద్ద నీరుండడం గమనార్హం. ఇక్కడ కూడా ఒక్క నెలలో 0.24 మీటర్ల మేర నీటిమట్టం పడిపోయింది. కొత్తగా బోర్లు వేయకుండా, ఉన్న నీటిని పొదుపుగా వాడుకుని భూగర్భ జలమట్టం పడిపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది. జిల్లాలో నీటిమట్టం పడిపోతున్న తీరు ఇలా....


## కంగ్టి మండలంలో అట్టడుగుకు...

భూగర్భ జలమట్టం వేగంగా పడిపోతున్నది. ఈ క్రమంలో నీటివృథాను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది. జిల్లాలో 26 మండలాలుండగా కంగ్టి మండలంలో భూగర్భ జలమట్టం అట్టడుగున ఉన్నది. జిల్లా వ్యాప్తంగా నీటి మట్టం సరాసరి 12.01 మీటర్లు ఉండగా కంగ్టి మండంలో 28.45 మీటర్ల లోతుకు జలమట్టం పడిపోయింది. ఇదే మండలంలో 2016 డిసెంబర్‌లో 6.30 మీటర్ల లోతున నీరుండడం గమనార్హం. ఏడాది కాలంలో ఇక్కడ ఏ స్థాయిలో నీటిమట్టం పడిపోయిందో లెక్కలు చెబుతున్నాయి. వేగంగా జలమట్టం పడిపోతున్న మండలాల జాబితాలో హత్నూర 22.48 మీటర్లు, గుమ్మడిదల 21.28 మీటర్లు, సంగారెడ్డి 20.43 మీటర్లు, కొండాపూర్ మండలంలో 17.71 మీటర్లలోతున నీరున్నది. భూగర్భ జలమట్టం పడిపోతున్న నేపథ్యంలో కొత్త బోరుబావులు తవ్వకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.





రాజంపేట పైప్‌లైన్ రోడ్డులో వాల్వు నుంచి వృథాగా పారుతున్న నీరు


కల్పగూర్ ప్రాంతంలో తాగునీటి పైప్‌లైన్ పగలడంతో వృథాగాపోతున్న నీరు

## పటాన్‌చెరులో నెలలోనే 3.72 మీటర్ల లోతుకు...

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరు మండలంలో భూగర్భ జలమట్టం వేగంగా పడిపోతున్నది. ఒక్క నెలలోనే మండలంలో 3.72 మీటర్ల లోతుకు జలమట్టం పడిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ మండలంలో గత నవంబర్ నెలలో 7.53 మీటర్ల లోతులో ఉన్న నీరు డిసెంబర్ వచ్చే సరికి 11.25 అడుగుల లోతుకు పడిపోయాయి. కల్హేర్ మండలంలోని బాచపల్లిలో నవంబర్‌లో 17.07 మీటర్లు ఉండగా డిసెంబర్‌లో 20.81 మీటర్ల లోతుకు పడిపోయాయి. ఇక్కడ కూడా ఒక్క నెలలో 3.71 మీటర్ల మేర నీటి మట్టం పడిపోవడం గమనార్హం. అదేవిధంగా పై ఒక్క నెలలోనే కోహీర్ మండలంలోని కొత్తూరు గ్రామంలో 2.32 మీటర్లు, రామచంద్రాపురం మండలంలో 1.96 మీటర్లు, రాయికోడ్‌లో 1.94 మీటర్లు, పుల్కల్‌లో 1.79 మీటర్లు, కంది మండలం బ్యాతోల్ గ్రామంలో 2.03 మీటర్లు, మొగుడుంపల్లిలో 1.87 మీటర్ల లోతుకు జలమట్టం పడిపోవడం ఆందోళన కలిగిస్తున్నది.

## అమీన్‌పూర్‌లో 2 మీటర్లలోనే నీళ్లు....

జిల్లాలో అమీన్‌పూర్ మండలంలోని భూగర్భ జలమట్టం కేవలం 2.26 మీటర్ల వద్దే ఉండడం విశేషం. ఈ మండలంలో నవంబర్ నెలలో 2.02 మీటర్ల ఉండగా డిసెంబర్ వచ్చే సరికి 2.26 మీటర్ల లోతుకు జలమట్టం పడిపోయింది. ఇక్కడే 2016 డిసెంబర్ నెలలో కేవలం 1.21 మీటర్లలోతునే నీరుండడం గమనార్హం. వట్‌పల్లి మండలంలో 3.68 మీటర్లు, రాయికోడ్‌లో 3.84 మీటర్లులోతునే నీరున్నది. అదేవిధంగా నాగల్‌గిద్దలో 5.08 మీటర్లు, నారాయణఖేడ్‌లో 5.41 మీటర్లు, ఝరాసంగంలో 6.82 మీటర్లలో నీరున్నది. ఈ మండలాల్లో పరిస్థితి కొంత వరకు బాగానే ఉన్నదని చెప్పుకోవచ్చు. మిగతా మండలాల్లో మాత్రం వేగంగా నీటిమట్టం పడిపోతున్న తరుణంలో ఆందోళన వ్యక్తం అవుతున్నది.

## ఆటోస్టార్టర్లు తొలగించాల్సిందే...

భూగర్భజలమట్టం పడిపోతున్న క్రమంలో ఇప్పుడు అందరి దృష్టి ఆటోస్టార్టర్లపై పడింది. గతంలో కరెంట్ సరఫరా సరిగా లేని సమయంలో రైతులంతా తమ బోరుబావుల వద్ద ఆటోస్టార్టర్లను ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వం సాగుకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. జిల్లాలో 84,927 వ్యవసాయ కనెక్షన్లు ఉండగా 67వేలకు పైగా మోటర్లకు ఆటోస్టార్టర్లు ఉన్నట్టు వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. వాటిని అలాగే ఉంచడం వల్ల అదేపనిగా మోటర్లు నడిచి నీరు వృథా కానున్నదని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమరూపంలో వాటిని తొలగించాల్సిన అవసరమున్నదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో విద్యుత్‌శాఖ కరపత్రాలు, దండోరాలతో ప్రచారానికి సన్నద్ధం అవుతున్నది. అయితే రైతులే స్వచ్ఛందంగా స్టార్టర్లు తొలగించుకుని అధికారులకు సహకరించాల్సిన అవసరం ఉన్నది.

**గత నెల డిసెంబర్ నెలాఖరు వరకు జిల్లాలోని 26 మండలాల పరిధిలో నమోదైన భూగర్భ జలమట్టం వివరాలు (మీటర్ల లోతులో)...**

| క్రసం | మండలం | భూగర్భ జలమట్టం (మీటర్లు) |
|---|---|---|
| 1. | కంగ్టి | 28.45 |
| 2. | హత్నూర | 22.48 |
| 3. | గుమ్మడిదల | 21.28 |
| 4. | సంగారెడ్డి | 20.43 |
| 5. | కొండాపూర్ | 17.71 |
| 6. | జహీరాబాద్ | 15.89 |
| 7. | కల్హేర్ | 15.07 |
| 8. | అందోల్ | 14.45 |
| 9. | ఆర్సీపురం | 14.03 |
| 10. | న్యాల్‌కల్ | 13.15 |
| 11. | సదాశివపేట | 10.47 |
| 12. | కోహీర్ | 10.41 |
| 13. | కంది | 10.29 |
| 14. | జిన్నారం | 9.51 |
| 15. | పుల్కల్ | 9.22 |
| 16. | సిర్గాపూర్ | 9.18 |
| 17. | మొగుడంపల్లి | 8.37 |
| 18. | పటాన్‌చెరు | 7.46 |
| 18. | మనూరు | 7.0 |
| 20. | ఝరాసంగం | 6.82 |
| 21. | మునిపల్లి | 6.34 |
| 22. | నారాయణఖేడ్ | 5.41 |
| 23. | నాగల్‌గిద్ద | 5.08 |
| 24. | రాయికోడ్ | 3.84 |
| 25. | వట్‌పల్లి | 3.68 |
| 26. | అమీన్‌పూర్ | 2.26 |
| **జిల్లా సరాసరి** | | **12.01** |

## స్ప్రింక్లర్, డ్రిప్ సాగుపై దృష్టి సారించాలి...

ఉమ్మడి మెదక్ జిల్లాలో భూగర్భ జలమట్టం వేగంగా పడిపోతున్నది. ఈ పరిణామం ఆందోళన కలిగిస్తున్నది. ఉమ్మడి జిల్లాలో కొత్త బోర్ల తవ్వకంపై నిషేధం ఉన్నది. బోర్లు వేస్తే రిగ్గు యజమానులపై రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. నీటి వృథాను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. ప్రధానంగా రైతులు స్ప్రింక్లర్లు, డ్రిప్ సాగుపై దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న క్రమంలో అదేపనిగా బోరు మోటర్లు నడవడం వల్ల భూగర్భ జలమట్టం మరింత పడిపోయే ప్రమాదమున్నది. బోరుబావుల మద్ద ఆటోస్టార్టర్ల తొలగింపుతో పాటు డ్రిప్ సాగుపై రైతులను దృష్టి సారించేలా అధికార యంత్రాంగం అవగాహన కల్పించాలి. కొత్త బోరుబావులకు అనుమతి లేదు. బోర్లు వేస్తే చట్టప్రకారం చర్యలు తప్పవు.

– వెంకటేశ్వర్లు, డిప్యూటీ డైరెక్టర్ భూగర్భజలశాఖ, ఉమ్మడి జిల్లా



# అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



భవనం పై నుంచి విద్యార్థిని కింది తీసుకువస్తున్న అగ్నిమాపక సిబ్బంది

**పటాన్‌చెరురూరల్, నమస్తే తెలంగాణ :** ముత్తంగిలోని మంజీరా రెసిడెన్షియల్ పాఠశాల ఆ వరణలో పటాన్‌చెరు మండల అగ్నిమాపక అధికారి జెన్యానాయక్ సిబ్బందితో కలిసి శుక్రవారం మాక్‌డ్రిల్ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు, వా టి నివారణ గురించి వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని నివారించేందు కు ఎలాంటి పరికరాలు, పద్ధతులు ఉపయోగించాలో ప్రయోగాత్మకంగా చూపించారు. ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వచ్చినప్పుడు వాటిని ఎలా ఆర్పాలో టీచర్లతో చేయించారు. మిద్దెలపై నుంచి తాడు సహాయంతో అపస్మారక స్థితిలో ఉన్న వారిని ఎలా రక్షించాలో చేసి ప్రదర్శించారు. ఫైర్ ఇంజన్ తీరు, పనిని స్కూల్ మైదానంలో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు 104కు ఫోన్ చేయాలని పిల్లలకు వివరించారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఇలాంటి అవగాహన కార్యక్రమాల వలన అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా అరికట్టాలో విద్యార్థులకు తెలుస్తుందని పాఠశాల కరస్పాండెంట్ జగన్‌మోహన్ తెలిపారు. అగ్ని ప్రమాదాలు, నివారణ గురించి విద్యార్థులకు వివరించిన అగ్నిమాపక సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


లబ్దిదారునికి వాహనాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరుటౌన్ :** ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా అందజేస్తున్న పథకాలను సద్వినియోగించుకోవాల్సిన బాధ్యత లబ్దిదారులపైనే ఉన్నదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు ఎంపీడీవో కార్యలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చిట్కుల్‌కు చెందిన దుర్గయ్య అనే లబ్ధిదారుడికి మంజూరైన కారును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్సీ,ఎస్టీ వర్గాల కోసం ఎన్నో చక్కని పథకాలను అందుబాటులో తెస్తున్నదని, వాటిని సద్వినియోగ పరచుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీశైలంయాదవ్, పోలీస్ పటేల్ వినోద్‌రెడ్డి తదితరులున్నారు.

## 'అంగన్‌వాడీ'లకు ముగిసిన యోగా తరగతులు


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది

**జిన్నారం :** మండల కేంద్రం జిన్నారంలో ఉమ్మడి మండల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బందికి మూడు రోజులుగా జరుగుతున్న యోగా శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి నుంచి వచ్చిన వరప్రసాద్, రంగారెడ్డి, తులసి, జ్యోతి బృందం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది యోగా, ధ్యానంపై శిక్షణ ఇచ్చారు. ముగింపు కార్యక్రమానికి పటాన్‌చెరు సీడీపీవో చంద్రకళ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా, ధ్యానం ప్రతి రోజు చేస్తూ మానసిక ప్రశాంతతను పొందాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అరుణశ్రీ, మంగమ్మ, ప్రతిభ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.



## పటాన్‌చెరు పట్టణంలో నీటి ఇక్కట్లు తీరినట్టే

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరుటౌన్ :** పటాన్‌చెరు పట్టణంలో తాగునీటి ఇక్కట్లు తీరినట్టేనని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పద్మశాలీ భవనం ప్రాంగణంలో కొత్తగా బోరు పనులును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు పట్టణంలో తాగునీటి వసతి కోసం రూ.70కోట్లతో చేపట్టిన తాగునీటి పైపులైన్ల నిర్మాణం పూర్తి అయ్యిందని, త్వరలో కొత్త రిజర్వాయర్ ద్వారా మంచినీటి సరఫరా ప్రారంభం కానున్నదని అన్నారు. పద్మశాలీ కులానికి సంబంధించి ఎటువంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని, వారికి సహాయం అందించటానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పట్టణ విభాగం అధ్యక్షుడు విజయ్‌కుమార్, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు రాజమల్లయ్య, ఉపాధ్యక్షుడు రఘురాములు, ప్రధాన కార్యదర్శి శ్రీను, సంఘం నాయకులు ప్రకాశ్, యాదగిరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడండి

### జీహెచ్‌ఎంసీ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


రివ్యూ సమావేశంలో మాట్లాగుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరుటౌన్ :** జీహెచ్‌ఎంసీ పరిధిలోని రామచంద్రాపురం, పటాన్‌చెరు, భారతీనగర్ డివిజన్లలో ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్‌ఎంసీ అధికారులదేనని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరులోని ఎంపీడీవో సమావేశ మందిరంలో నిర్వహించిన జీహెచ్‌ఎంసీ సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని నెలలుగా మూడు డివిజన్లు పరిధిలో పైపులైన్ల నిర్మాణ పనుల తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలో ఈఎస్‌ఐ దవాఖానాకు వెళ్లే ప్రధాన రహదారి ప్రయాణానికి అనుకూలంగా లేకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముంబై జాతీయ రహదారి నుంచి ఈఎస్‌ఐ దవాఖాన వరకు ఒక కిలోమీటర్‌మేర రోడ్డును గుత్తేదార్లు ఇష్టారాజ్యంగా తవ్వి వదిలేస్తే అధికారులు ఏమిచేస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో జీహెచ్‌ఎంసీ ఉప కమిషనర్ భోజరాజు, వాటర్ వర్క్స్ జీఎం వినోద్, ఎమ్మార్వోలు మహిపాల్‌రెడ్డి, శివకుమార్, గోపాల్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ లు అన్ని రంగాలలో రాణించాలి

**అమీన్‌పూర్ :** మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ముందుకు నడవాల్సిన అవసరం ఉన్నదని భారత్ వికాస్ పరిషత్ రిజినల్ డైరక్టర్ ప్రసాద్ అన్నారు. టెంపుల్ ఆఫ్ ఆర్ట్స్, భారత్ వికాస్ సంస్థ అమీన్‌పూర్‌లోని బీరంగూడలో సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఆయన శుక్రవారం ప్రశంసపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రకాశ్, సూర్యనారాయణ, సుమతి, స్రవంతి, సతీశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

**పటాన్‌చెరుటౌన్ :** పట్టణంలోని శ్రీనగర్‌కాలనీకి చెందిన రమాదేవి అనే మహిళకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చిన రూ.15వేల విలువైన చెక్కును ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శుక్రవారం ఆమె భర్త సత్యనారాయణకు అందజేశారు.

## విద్యార్థుల ప్రతిభ ఆధారంగా విద్యాబోధన ఉండాలి

### రాష్ట్ర మానిటరింగ్ ప్రతినిధి బస్వప్ప

**గుమ్మడిదల:** విద్యార్థుల ప్రతిభ ఆధారంగా విద్యాబోధన ఉండాలని రాష్ట్ర మానిటరిం గ్ ప్రతినిధి బస్వప్ప ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండలంలోని అ న్నారం, గుమ్మడిదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలను మం డల విద్యాధికారి ప్రకాశ్‌తో కలిసి సందర్శించారు. ఆ పాఠశాలల్లో రికార్డులను తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు ఏవిధంగా విద్యా బోధన ఉంటుందో తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. ఎలాంటి సమస్య ఉన్న మండల విద్యాధికారికి తెలియజేయాలని మానింటరింగ్ ప్రతినిధి ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు నజియాతబుస్సుం, భిక్షపతి తదితరులు ఉన్నారు.


అన్నారంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డులను తనిఖీ చేస్తున్న రాష్ట్ర మానిటరింగ్ ప్రతినిధి బస్వప్ప

## నాలుగు గ్రామాలలో గ్రామసభలు

**జిన్నారం :** మండలంలోని నాలుగు గ్రామాలలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. మండల కేంద్రంలో సర్పంచ్ యాదగిరి అధ్యక్షతన, సోలక్‌పలిల్లో సర్పంచ్ రాములుయాదవ్ అధ్యక్షతన, కొడకంచిలో సర్పంచ్ గోపమ్మశ్రీశైలంయాదవ్ అధ్యక్షతన, గడ్డపోతారం గ్రామంలో సర్పంచ్ నీరుడి ప్రభావతి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించారు. కాలనీలు, వాడల్లో చేపట్టాల్సిన సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి వసతి ఏర్పాట్లపై చర్చించి తీర్మాణాలు చేశారు. సమావేశాలలో ఎంపీటీసీ బాశెట్టిరాజు, సుగుణ, కృష్ణ, ఈవోపీఆర్డీ మల్లారెడ్డి, కార్యదర్శులు రత్నమణి, హారిక, యాదగిరి, ఉపసర్పంచ్ సంజీవ, శ్రీనివాస్, మల్లేశ్, సుధాకర్‌యాదవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్టూడెంట్ పోలీస్ క్యాడెట్‌పై విద్యార్థులకు అవగాహన

**జిన్నారం:** స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ అంశంపై జిన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఎస్పీసీ(స్టూడెంట్ పోలీస్ క్యాడెట్)లో భాగంగా ఏడు అంశాలపై 22 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం మధ్యాహ్నం ఒక గంటపాటు అండర్ స్టాండింగ్ డ్యూటీ మైండ్, మై ఫ్యామిలీ అండ్ కమ్యూనిటీ, గుడ్ సిటిజన్‌షిప్, మై ఎన్విరాన్‌మెంట్, ట్రాఫిక్ అవేర్‌నెస్, డిస్టార్ మేనేజ్‌మెంట్, రోల్ ఆఫ్ మీడియా, అనే ఏడు అంశాల మీద రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ దానియల్, పోలీస్ కానిస్టేబుల్ పద్మారావులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జ్ఞానమాల, పీడీ శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల రికార్డులను తనిఖీ చేసిన అధికారి


రికార్డులను పరిశీలిస్తున్న అధికారి

**కోహీర్:** మండలంలోని గురుజువాడ జడ్పీ ఉన్నత పాఠశాల, మద్రి ప్రాథమిక పాఠశాల నిర్వహణ రికార్డులను రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు భానుప్రకాశ్ పరిశీలించారు. శుక్రవారం ఆయా గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. విద్యా ప్రమాణాల మెరుగుపై మండల విద్యాధికారి శంకర్‌ను అడిగారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారి నుంచి జవాబులు రాబట్టారు. డిసెంబర్ 31వ తేదీ వరకు చేపట్టిన రికార్డుల నిర్వహణ ఎలా ఉందని ఎంఈవోను అడిగారు. రికార్డుల్లో ఉన్న తప్పులను సరి చేయాలని కోరారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం వరకు పాఠశాలల పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడూ నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్, హెచ్ఎంలు జీన్‌రాజ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ తీరుపై..
# ఆందోళన

**నమస్తే తెలంగాణ, నారాయణఖేడ్:** ఫీజు రియింబర్స్‌మెంట్‌ను చెల్లించాలని ప్రిన్సిపాల్ వద్దకు వెళితే ఓ విద్యార్థినిపై ప్రిన్సిపాల్ చేయి చేసుకోవడంతో పాటు బయటకు గెంటేసారని ఆరోపిస్తూ ఖేడ్ ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ రహదారిపై శుక్రవారం రాస్తారోకో చేశారు. బీఎస్సీ ఆఖరు సంవత్సరం చదువుతున్న బాధిత విద్యార్థి గాంధీతో పాటు కళాశాల విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం ఆర్టీఎఫ్ నిధులు గత ఆగస్టులో ప్రభుత్వం నుంచి కళాశాల ఖాతాలోకి వచ్చాయన్నారు. వాటిని సంబంధిత విద్యార్థుల ఖాతాల్లో వేయాల్సి ఉండగా వేయకపోవడంతో పాటు అనేక మార్లు ప్రిన్సిపాల్‌ను అడిగినా పట్టించుకోనట్లు వ్యవహరించారన్నారు. నాలుగు నెలల క్రితం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి దృష్టికి సైతం తీసుకెళ్లడం జరిగిందని, అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని వారు వాపోయారు. ఇదే విషయం శుక్రవారం గాంధీ అనే విద్యార్థి ప్రిన్సిపాల్ ఛాంబర్‌లోకి వెళ్లి ఆర్టీఎఫ్ గురించి అడుగగా ఆగ్రహించిన ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి తనపై చేయిచేసుకోవడంతో పాటు కళాశాల సిబ్బందితో బయటకు గెంటివేయించాడని గాంధీ ఆరోపించాడు. అవమానాన్ని భరించలేక గాంధీ కళాశాల అంతస్తు నుంచి దూకుతానని చెప్పి పైకి వెళ్తుండగా సిబ్బందితో పాటు విద్యార్థులు అడ్డుకున్నారు. ప్రిన్సిపాల్ వైఖరిని నిరసిస్తూ విద్యార్థులు ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాల సమీపంలోని నిజాంపేట్-ఖేడ్-బీదర్ జాతీయ రహదారిపై బైఠాయించిప్రిన్సిపాల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ నరేందర్ సిబ్బందితో వచ్చి విద్యార్థులకు నచ్చజెప్పి ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కన్వీనర్ దశరథ్, బాధ్యులు శ్రీశైలంతోపాటు విద్యార్థులున్నారు.

## MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం




## సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

- ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
- ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
- ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
- పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
- పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
- పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
- పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
- బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
- బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
- సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
- టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
- విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
- జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
- సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
- సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
- మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
- సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
- రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
- M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
- తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
- షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
- శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
- ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
- ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

- మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
- భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
- మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
- శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
- శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
- SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
- భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
- గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
- శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
- శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
- లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
- శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
- శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
- సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
- గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
- సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
- వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
- కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
- శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
- స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
- SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
- వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
- గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
- సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
- కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
- విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
- అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

**వరంగల్ జిల్లా**
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

**ఖమ్మం జిల్లా**
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

**కరీంనగర్ జిల్లా**
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

**నిజామాబాద్ జిల్లా**
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

**మహబూబ్‌నగర్ జిల్లా**
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్

శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

**నల్గొండ జిల్లా**
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

**ఆదిలాబాద్ జిల్లా**
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

**మెదక్ జిల్లా**
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

**రంగారెడ్డి జిల్లా**
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

**రాయచూరు జిల్లా**
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

---

సంక్రాంతి శుభాకాంక్షలతో...

## ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల




## సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

- ఎన్.టి.ఆర్. గార్డెన్స్
- ఐనాక్స్ - బంజారాహిల్స్
- ఐనాక్స్ MP MALL - కాచిగూడ
- బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
- బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
- సినీప్లానెట్ - కొంపల్లి
- సినీపోలిస్-కూకట్‌పల్లి
- సినీపోలిస్-మల్కాజ్‌గిరి
- మంత్రామాల్ -అత్తాపూర్
- పివిఆర్ - బంజారాహిల్స్
- పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
- పివిఆర్ -పంజాగుట్ట
- పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- జిపిఆర్-కూకట్‌పల్లి
- సినీ స్క్వేర్ - ఉప్పల్
- రాధిక- కాప్రా
- టివోలి - సికింద్రాబాద్
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
- M CUBE - అత్తాపూర్
- విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
- తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

లక్ష్మీకళ - మూసాపేట్

సినీటౌన్ - మియాపూర్

శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

# గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

**ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

హత్నూర: మండలకేంద్రమైన హత్నూర, దౌల్తాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శంకుస్థాపనచేశారు. హత్నూరలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో భోజనశాల విస్తీర్ణం కొరకు రూ.86 లక్షలు, దౌల్తాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో షటిల్ ఇండోర్ స్టేడియానికి రూ.5 లక్షలు మంజూరు కావడంతో టీఆర్‌ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మురళీయాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ హత్నూర గ్రామాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి పర్చడానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో నుంచి ఉన్న ఆర్ అండ్‌బీ రోడ్డును విస్తరించడంతో పాటు హైమాస్ట్ లైట్లు, డివైడర్ నిర్మాణాలు చేపట్టడానికి నిధులు మంజూరుచేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కోట్లరూపాయల నిధులు మంజూరుచేయడం జరుగుతుందని, ఎన్నడూ లేని విధంగా గ్రామాలు అభివృద్ధిచెందుతున్నట్లు తెలిపారు. నిధులు మంజూరైన పనులను త్వరలోచేపట్టి పూర్తిచేయాలని సూచించారు. కాగా క్రీడాకారులను ప్రోత్సహించడంకోసం షటిల్ ఇండోర్ స్టేడియం నిర్మాణం చేయడం జరుగుతుందని దీంతో గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాల విద్యార్థులకు అన్నిరకాలుగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం హత్నూర సాకిచెరువు కట్టపై జరుగుతున్న మిషన్ కాకతీయ పనులను పరిశీలించారు.



గురుకుల కళాశాలలో భోజనశాల విస్తీర్ణం పనులకు శంకుస్థాపనచేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కాంట్రాక్టర్, అధికారులపై ఆగ్రహం**

హత్నూరలో గురుకుల పాఠశాల, కళాశాల ప్రహరీ నిర్మాణం పనులల్లో నాణ్యత లోపించిందని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులపై ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు మంజూరుచేస్తుండగా పనులల్లో నాణ్యత పాటించకపోవడం ఏంటని కాంట్రాక్టర్‌లను నిలదీశారు. అంతేకాకుండా పనులు జరుగుతున్న సమయంలో పర్యవేక్షించాల్సిన అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని పనులల్లో నాణ్యతలోపిస్తే కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. స్థానికంగా లభించే ఇసుకను పనులకు వాడొద్దని నాణ్యమైన ఇసుకను మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. కాగా ప్రహరీ నిర్మాణ పనులను వెంటనే పరిశీలించి నాణ్యతా లోపంగా చేపడుతున్న పనులను నిలిపివేయాలని ఎంపీడీవో, తహసీల్దార్‌లను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లెజయశ్రీ, తహసీల్దార్ ప్రభావతి, ఎంపీడీవో ప్రమీలనాయక్, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, టీఆర్‌ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు బుచ్చిరెడ్డి, బంటుశ్రీనివాస్, ఎల్లాదాస్, నాయకులు నీరుడిఅశోక్, రవి, కిష్టయ్య, నరేందర్, ప్రభాకర్‌రెడ్డి, మానిక్యరెడ్డి, రమేశ్‌నాయక్, ఎల్లాదాస్, నవీన్‌గౌడ్, వెంకట్‌రాంరెడ్డి, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.



హత్నూర సాకిచెరువు కట్టపనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

# కంటైనర్ బీభత్సం

**అడ్డుకున్న రూరల్ పోలీసులు**



పోతిరెడ్డిపల్లి చౌరస్తా సమీపంలో కంటైనర్‌ను అడ్డుకున్న పోలీసులు

**సంగారెడ్డి రూరల్:** టోల్‌గేట్ డబ్బులు కట్టకుండా వేగంగా వెళ్తూ రోడ్డుపై ఓ కంటైనర్ డ్రైవర్ బీభత్సం సృష్టించిన సంఘటన ముత్తంగి టోల్ గేట్ వద్ద చోటు చేసుకున్నది. పటాన్‌చెరు సీఐ ప్రభాకర్ వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కంటైనర్ డ్రైవర్ కోమల్‌దాస్ (24) ముత్తంగి టోల్‌గేట్ వద్ద కంటైనర్‌ను ఆపాడు. అయితే కంటైనర్ భారీగా ఉండటంతో పక్క నుంచి తీసుకుని ఆపి టోల్ డబ్బులు కట్టాల్సిందిగా అక్కడి సిబ్బంది డ్రైవర్‌కు సూచించారు. దీంతో డ్రైవర్ కంటైనర్‌ను పక్కన ఆపుతున్నట్లే నటించి ముందుకు వెళ్లిపోయాడు. అక్కడ టోల్ సిబ్బంది ఇస్నాపూర్‌లో ఉంటున్న తమ సూపర్‌వైజర్‌కు సమాచారం అందించాడు. కంటైనర్‌ను అడ్డుకునేందుకు సూపర్‌వైజర్ తన ద్విచక్ర వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా పెట్టాడు. ఇది గమనించిన డ్రైవర్ కోమల్‌దాస్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి సంగారెడ్డి వైపు దూసుకుపోయాడు. ఏదో జరిగింది అనుకుంటూ ప్రజలు పెద్ద ఎత్తున కంటైనర్‌ను అడ్డగించే ప్రయత్నం చేశారు. అడ్డగించిన వారితో ప్రాణభయం ఉందని గుర్తించి వేగాన్ని పెంచుతూ సంగారెడ్డి వైపు వెళ్లాడు కంటైనర్ డ్రైవర్. ఈ మేరకు పటాన్‌చెరు పోలీసులు సంగారెడ్డి రూరల్ పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చారు. దీంతో సీఐ నరేందర్, రూరల్ ఎస్‌ఐ యాదవరెడ్డి ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లి సమీపంలో కంటైనర్‌ను అడ్డుకునేందుకు జేసీబీ, బారికేడ్లను రోడ్డుపై అడ్డుగా పెట్టి కంటైనర్‌ను ఆపారు. అనంతరం రూరల్ పోలీసులు డ్రైవర్ కోమల్‌దాస్‌ను అదుపులోకి తీసుకుని పటాన్‌చెరు పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ ప్రభాకర్ వెల్లడించారు. కాగా ఈసంఘటనలో ఎవరికి కూడా ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రజలు, పోలీసులు ఊపరిపీల్చుకున్నారు.

# షుగర్ ఉందని భార్యను పుట్టింటికి పంపిన భర్త

**భర్త కోసం అత్తింటి గుమ్మం ఎదుట మహిళ ఎదురుచూపు**

**పుల్కల్:** భర్త కోసం ఓ ఇల్లాలు ఇంటి గుమ్మం ముందు కూర్చొని ఎదురు చూసిన సంఘటన గోంగ్లూర్‌లోజరిగింది భార్యకు షుగర్ వ్యాధి ఉందని పెళ్లయిన నెల రోజులకే పుట్టింటికి పంపించడంతో ఆరు నెలల తర్వాత వచ్చి మెట్టినింటి ముందు కూర్చొని భర్త కోసం ఎదురుచూసింది భార్య. ఇంటి ముందు నిరసన తెలపడంతో భర్త కుటుంబం పోలీస్‌స్టేషన్ ఆశ్రయించి వ్యాధిగ్రస్తురాలితో కాపురం చేయలేమని తెలిపారు. పుల్కల్ మండలం గొంగ్లూర్‌లో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పుల్కల్ ఎస్‌ఐ సత్యనారాయణ, రెండు కుటుంబాల వారు చెప్పిన వివరాల ప్రకారం.. నారాయణ్‌ఖేడ్ మండలంలోని అబ్బెందకు చెందిన రామేశ్వరికి పుల్కల్ మండలం గొంగ్లూర్ ఆలూరి బ్రహ్మానందరెడ్డి అక్క కుమారుడు అనిల్ రెడ్డితో గత ఏడాది జూన్ 8న వివాహం జరగింది. పెళ్లయిన నెల రోజులకు రామేశ్వరి అనారోగ్యానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లింది. కుటుంభ సభ్యులు రామేశ్వరిని దవాఖాను తరలించారు. వైద్యులు మదుమేహం (షుగర్) ఉందని తెలిపారు. దీంతో భర్త అనిల్‌రెడ్డి రామేశ్వరి తల్లి దండ్రులకు తెలుపడంతో వారు వచ్చి అమ్మాయిని పుట్టింటికి తీసుకెళ్లారు. వ్యాధి ప్రభావం తగ్గినా రామేశ్వరిని భర్త తీసుకుపోకపోవడంతో రామేశ్వరి కుటుంబ సభ్యులు, బంధువులు నారాయన్‌ఖేడ్ పోలీస్‌స్టేషన్‌లో పలు మార్లు ఫిర్యాదు చేశారు. నారాయణఖేడ్ పోలీసులు పలు మార్లు ఇరువురికీ కౌన్సెలింగ్ ఇచ్చినా ప్రయోజనం లేకపోయింది. దీంతో ఆరు నెలలుగా భర్త కోసం వేచి చూసిన రామేశ్వరి కుటుంభ సభ్యులతో కలిసి గురువారం గొంగ్లూర్‌కు వచ్చింది. భర్త అనిల్ రెడ్డి గొంగ్లూర్ గ్రామంలోని మేనమామ బ్రహ్మానందరెడ్డి ఇంటిలో ఉన్నారని తెలిసి అక్కడికి వెళ్లి కులపెద్దలతో పంచాయతీ పెట్టించింది. పంచాయతీ అనంతరం భర్త కుటుంభసభ్యులు ఇంటినుంచి వెళ్లిపోయి ఆ ఊల్లోనే బంధువుల ఇంట్లో ఉన్నారు. రామేశ్వరి మాత్రం భర్త కుటుంబ సభ్యుల కోసం రెండు రోజుల నుంచి ఇంటి ముందే వేచి ఉంది. భర్త కుటుంబ సభ్యులు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని రామేశ్వరి వ్యవహారంపై ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ సత్యనారాయణ గొంగ్లూర్‌కు వెళ్లి భర్త కోసం ఇంటి గుమ్మం ముందు ఎదురుచూస్తున్న రామేశ్వరికి పోలీస్‌స్టేషన్ తీసుకొచ్చి రెండు కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చారు.



భర్త ఇంటిముందు రామేశ్వరికి కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్‌ఐ

# లారీని ఢీ కొట్టిన స్కూల్ బస్సు

- తృటిలో తప్పిన ప్రమాదం
- పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలు
- ఖేడ్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్సలు

**కల్హేర్:** మండలంలోని ఆయా గ్రామాల్లోని విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలకు తీసుకువెళ్లే క్రమంలో డ్రైవర్ అజాగ్రత్తతో, నిర్లక్ష్యంగా బస్సు తోలడంతో ముందుగా వెళ్తున్న లారీని ఢీకొట్టింది. పలువురు విద్యార్థులకు స్వల్పగాయాలైన సంఘటన శుక్రవారం ఉదయం బాచేపల్లి శివారులో చోటుచేసుకుంది. ఎస్‌ఐ ఏడుకొండలు, ప్రత్యేక్ష సాక్షులు కథనం ప్రకారం.. మండలంలోని బాచేపల్లిలోని డాన్‌బాస్కో పాఠశాలకు దేవునిపల్లి, మాసాన్‌పల్లి, మహాదేవుపల్లి, నిజాంసాగర్ మండలం ఆరేడు, ఆరేపల్లి గ్రామాలకు చెందిన 25 మంది విద్యార్థులు చదువుకునేందుకు వస్తారు. వారిని బస్సులో ఎక్కించుకొని పాఠశాలకు బయలు దేరాడు డ్రైవర్. ఈ క్రమంలో బాచేపల్లి శివారులో 161 నంబరు జాతీయ రహదారిపై పాఠశాలకు వస్తున్న సమయంలో ముందుగా లారీ వెళ్తుండగా అకస్మాత్తుగా లారీ డ్రైవర్ బ్రెక్ చేయడంతో వెనుకనే వస్తున్న స్కూల్ బస్సు లారీని ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా బస్సును నడపడంతోనే చందు (3), వికాశ్ (4), జోత్స్న (6), శ్రీవర్ధన్ (4), జగదీశ్వర్ (4), అజయ్ (7) విద్యార్థులతో పాటూ టీచర్ గౌతమికి స్వల్వ గాయాలయ్యాయి. వారిని వెంటనే అటోలో నారాయణఖేడ్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించి వైద్య చికిత్సలు చేపట్టారన్నారు. డ్రైవర్ సంగని కృష్ణ నిర్లక్ష్యంగా బస్సును నడపడంతో ప్రమాదరం జరిగిందని ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.




లారీని ఢీ కొట్టిన పాఠశాల బస్సు

# జహీరాబాద్

ntnews.com ntsangareddy.com

## గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**కోహీర్:** గ్రామజ్యోతిలోని ఏడు అంశాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గ్రామజ్యోతి కార్యక్రమ శిక్షకుడు సునీల్ కోరారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామజ్యోతి క్రియాశీల కమిటీలు, ప్రజాప్రతినిధులకు వార్షిక ప్రణాళిక తయారీపై శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రజాప్రతినిధులు, అభివృద్ధి కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. విద్య, వైద్యం, నగదు రహిత లావాదేవీలు, సంపూర్ణ అక్షరాస్యత, సామాజిక భద్రత, పారిశుద్ధ్యం నిర్వహణలో అభివృద్ధి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మొగులయ్య, కార్యదర్శి పరమేశ్వర్, సంగన్న, రాచన్న, రఫీ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వరసిద్ధివినాయక ఉత్సవాలు

**న్యాల్‌కల్:** మండలపరిధిలోని హద్నూర్ గ్రామశివారులో స్వయం భువునిగా వెలిసిన వరసిద్ధి వినాయక స్వామి వారి 218వ జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం ఆలయంలో వేదపండితులు స్వామివారికి అభిషేకం, గణపతి హవనమం, శతచండీహవనం, యజ్ఞహోమ పరిసమాప్తి, పూర్ణాహుతి, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం



యజ్ఞంలో పాల్గొన్న దంపతులు



సిద్ధివినాయక స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భజన మండలి సభ్యుల భజన కీర్తనలు చేపట్టారు. అలాగే మండలంలోని రేజింతల్ సిద్ధివినాయక ఆలయంలో సంకష్టహర చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గణేశ్‌దీక్షిత్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు వేదవ్యాస్, నర్సింహులు, మల్లన్న, నాయకులు గిరీశ్‌రావు, బసవరాజ్, దుర్గదాస్‌గౌడ్, విఠల్‌రెడ్డి, బక్కారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన యోగా తరగతులు



సూచనలు చేస్తున్న సంస్థ శిక్షకురాలు

**జహీరాబాద్ రూరల్:** చిత్తశుద్ధితో ధ్యానం చేస్తే జన్మ పరమానందం అవుతుందని ధ్యానం చేసిన వారి జీవనం ధన్యమవుతుందని ధ్యాన శిక్షకురాలు కామక్షి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఐసీడీఎస్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న మైదానంలో శ్రీరామచంద్రన్ మిషన్ హార్ట్‌పుల్ సంస్థ హైద్రాబాద్ వారు అంగన్‌వాడీలకు మూడు రోజుల పాటు నిర్వహించిన ధ్యాన శిక్షణ తరగతులను శుక్రవారం ముగించారు. ముగింపు శిక్షణలో పాల్గొన్న ఆయె మాట్లాడుతూ మన జహీరాబాద్ క్లస్టర్ పరిధిలోనే కాకుండా అన్ని ప్రాంతాలలో ధ్యాన శిక్షణ తరగతులు ముగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ధ్యాన శిక్షణా తరగతుల్లో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు తమ ఆత్మను ఒక్క సారి పరీక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో శిక్షకుడు కణ్ణన్, నాగరాజేశ్వరి ఆయా మండలాల అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

**ఝరాసంగంలో...**

**ఝరాసంగం:** సంగమేశ్వర డీఈడీ కళాశాలలో హార్ట్‌పుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా అంగన్‌వాడీ టీచర్లకు యోగా, ధ్యానంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. శుక్రవారంతో ముగియడంతో అంగన్‌వాడీ టీచర్లకు హార్ట్‌పుల్ స్వచ్ఛంద సంస్థ శిక్షకురాలు అరుణ యోగా, ధ్యానంపై పలురకాల సలహాలు , సూచనలందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రోజుల నుంచి నేర్చుకున్న యోగా ప్రతిరోజూ చేయాలని వారికి గుర్తుచేశారు. ప్రతి రోజు ఉదయం సాయత్రం వేళల్లో గంటపాటు ధ్యానం చేయాలని ఆమె తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాగుండాలంటే యోగా తప్పనిసరి అవసరమన్నారు. కార్యక్రమంలో హార్ట్‌పుల్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది రాము, విశ్వనాథం, శ్రీశైలం, కళాశాల ప్రిన్సిపల్ సుధీర్, ఆ యా మండలాల అంగన్‌వాడీ టీచర్లున్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలతోనే సేవాదృక్పథం



న్యాల్‌కల్: చెత్తా చెదారాన్ని తొలిగిస్తున్న వలంటీర్లు

**ఝరాసంగం:** ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాల ద్వారా విద్యార్థులలో విద్యతో పాటు సేవాదృక్పథం మెరుగుపడుతుందని ఆచార్య కళాశాల ప్రిన్సిపాల్ హరికుమార్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని రఘోజీ కల్యాణ మండపంలో ఆచార్య డిగ్రీ కళాశాల బాలికల ఎన్‌ఎస్‌ఎస్–2 శీతాకాల శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాల ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, స్నేహపూర్వక వాతావరణం, సామాజిక స్పృహ అలవడుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు సేవా భావం అలవర్చుకోవాలని కళాశాల విద్యార్థినీలకు ఆయన సూచించారు.కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి వెంకట్‌రెడ్డి, నవీన్, అధ్యాపకులు మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, విద్యార్థినిలున్నారు.

**న్యాల్‌కల్‌లో...**

**న్యాల్‌కల్:** మండలంలోని ఖలీల్‌పూర్, చాల్కి గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని హద్నూర్, న్యాల్‌కల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ఆయాగ్రామాల్లో ప్రధాన వీధులలోని మురికికాల్వలు, పరిసరాలలో పిచ్చిమొక్కలు, చెత్త చెదారాన్ని తొలిగించారు. రక్షిత మంచినీటి ట్యాంకులను శుభ్రం చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్‌లు గోపాల్, రాజేశ్, ప్రిన్సిపాల్ సుదీప్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అర్జున్, రాజేందర్, అధ్యాపకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## యువకులు చదువుతో పాటు ఆటల్లో ముందుండాలి



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న డీఎస్పీ నల్లమల రవి

**జహీరాబాద్, నమస్తే తెలంగాణ:** యువకులు చదువుతో పాటు ఆటల్లో ఆసక్తి చూపాలని జహీరాబాద్ డీఎస్పీ నల్లమల రవి అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో విఖార్ మెమోరియల్ పుట్‌బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అల్లీపూర్ గ్రామానికి చెందిన జమీలుద్దీన్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో మరణించారు. కుమారుడి జ్ఞాపకార్థం ప్రతి ఏడాది పుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, యువకులు చదువుతో పాటు ఆటలో ముందుకు పోవాలన్నారు. ప్రభు త్వం ఉద్యోగాల కోసం వేస్తున్న నోటిఫికేషన్‌లో రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. ఆటలకు జహీరాబాద్ కేంద్రంగా మారిపోయిందన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులున్నారు.

## భూరికార్డుల ప్రక్షాళనను త్వరలో పూర్తి చేస్తాం



రికార్డులు ప్రక్షాళన చేస్తున్న వీఆర్వోలు

**ఝరాసంగం:** మండలంలో భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని త్వరలో పూర్తి చేస్తామని నాయిబ్ తహసీల్దార్ బలరాం అన్నా రు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో కలిసి భూ రికార్డుల ప్రక్షాళన సవరణ పత్రాలను గ్రామాల వారీగా సరిచేశారు. మండలంలోని అన్ని గ్రామాలకు సంబధించిన భూ రికార్డుల వివరాలను సేకరించి వాటిని ఆన్‌లైన్‌లో ఇప్పటికే నమోదు చేయడం జరిగిందన్నారు. రైతులకు సరైన భూ పత్రాలను అందించాలని వీఆర్వోలకు సూచించారు. వీఆర్వోలు సర్వే పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వాటిని రైతులకు అందించాలని ఆయన పేర్కొన్నారు. మండలంలో 28 గ్రామపంచాయతీలు, 35 రెవెన్యూ గ్రామాల భూమి పూర్తిస్థాయిలో ప్రక్షాళన పూర్తి కావడం జరిగిందన్నారు. తప్పులు ఉన్న రైతుల భూములను సరిచేస్తున్నామన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసి జిల్లా అధికారులకు నివేదికలు అందజేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సవరణ పత్రాలను త్వరలో పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ స్వరూప, వీఆర్వోలు మధుసూదన్‌రెడ్డి, రామారావు, మైతాబ్, కిష్టయ్య, బిచ్చయ్య, యాదయ్య, ఫక్రుద్దీన్, ఇస్మాయిల్.యాదుల్లా, నర్సింహులు, మధులత తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ

**జహీరాబాద్ రూరల్:** అక్షరాస్యతను సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు విధిగా తమ వంతు కృషి చేయాలని జహీరాబాద్ డీఎస్పీ నల్లమల రవి అన్నారు. శుక్రవారం పట్టణంలో పీఆర్టీయూ 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించేందుకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దేది ఒక్క ఉపాధ్యాయుడేనన్నారు.
గురువు దేవుడితో సమానం అక్షరాస్యతను సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న తపన, కృషికి ఉపాధ్యాయులు చేయూతనివ్వాలని, అప్పుడే రాష్ట్రం అక్షరాస్యతలో ముందుంటుందన్నారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయూ ముందుంటుందన్నారు. వంద శాతం అక్షరాస్యతను సాధించడమే మన లక్ష్యంగా పెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో జహీరాబాద్ పీఆర్టీయూ అధ్యక్షుడు తులసీరాంరాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, మొగుడంపల్లి ప్రధాన కార్యదర్శి మొగులయ్య, చంద్రురాథోడ్, మోజీస్, చంద్రశేఖర్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దస్తూరి పోటీలు



చూచిరాతపై పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**జహీరాబాద్ రూరల్:** తెలుగు భాష యెక్క ప్రాముఖ్యతను తెలియజేసేందుకు విద్యార్థులకు ‘దస్తూరి’ అనే అంశంపైన మండల స్థాయిలో పోటీలను నిర్వహించడం జరిగిందని మండల విధ్యాధికారి బస్వరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో ఉదయం 9గంటల నుంచి 10.30 వరకు జహీరాబాద్ మొగుడంపల్లి మండలాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 6,7 తరగతుల విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని స్పష్టం చేశారు. విద్యార్థులు తెలుగు భాష యెక్క ప్రాముఖ్యత గురించి వారి వారి అభిప్రాయాలను చక్కగా వ్రాయడం జరిగింది. 8 మంది విద్యార్థులను డివిజన్ స్థాయికి ఎంపిక చేశామన్నారు. ఎంపికైన విద్యార్థులను 8న డివిజన్ స్థాయిలో పోటీలు నిర్వహించి ఎంపికైన విద్యార్థులను జిల్లాస్థాయికి పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,సీఆర్‌పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్‌లో...**

**న్యాల్‌కల్:** మండలకేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం పాఠశాలల విద్యార్థులకు తెలుగు చూచి రాతపై పోటీలను నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన న్యాల్‌కల్ పాఠశాలకు చెందిన జ్యోతిక, కస్తూర్బా పాఠశాలకు చెందిన ప్రమీల, మెటల్‌కుంటకు చెందిన నందిని, హద్నూర్‌కు చెందిన విజయలకు బహుమతులను అందజేశారు. ఈ నెల 8వ తేదీన జహీరాబాద్‌లో జరిగే డివిజన్ స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని మండల విద్యాధికారి మారుతి తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

**జహీరాబాద్, నమస్తే తెలంగాణ:** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు అగ్నిమాపక అధికారులు అవగాహన కల్పించారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని శ్రీనారాయణ హైస్కూల్‌లో అగ్నిమాపక అధికారులు విద్యార్థులకు పలు అంశాలపై వివరించారు. ఇంటిలో గ్యాస్‌లీక్ అయినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశాలపై అవగాహన కల్పించారు. మంటల్లో ఎవరైనా కాలిపోతున్నప్పుడు, వరదనీటిలో కొట్టుకపోతున్న సమయంలో తీసుకోవాల్సిన చర్యలు తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరిగిన సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలి, వాటిని ఎలా నివారించాలి తదితర అంశాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవనంలో మంటలు వ్యాపించి భవనం లోపల ఉన్న వారిని ఎలా రక్షించాలో చూపించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, జహీరాబాద్ అగ్ని మాపకకేంద్రం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లను తప్పకుండా నిర్మించుకోవాలి

**కోహీర్:** ఇంటింటికీ మరుగుదొడ్డిని తప్పకుండా నిర్మించుకోవాలని పంచాయతీ కార్యదర్శులు విజయ్‌కుమార్, అశోక్‌రెడ్డి, ఖదీర్ కోరారు. శుక్రవారం మండలంలోని కోహీర్, దిగ్వాల్, పీచెర్యాగడి గ్రామంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.12వేలను అందజేస్తున్నదని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా ఈ నెల 26వ తేదీ వరకు నిర్మాణాలను వందశాతం పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రామదాసు, అమృతావీరారెడ్డి, ఎంపీటీసీ జరయ్య, నాయకులున్నారు.

## వీఆర్‌ఏ మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

**న్యాల్‌కల్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కంభాపూర్‌లో వీఆర్‌ఏ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల వీఆర్‌ఏల సంఘం నాయకులు తహసీల్దార్ దశరత్‌సింగ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను అడ్డుకున్న వీఆర్‌ఏ సాయిలును డ్రైవర్ దురుసుగా నడిపి ట్రాక్టర్ చక్రాల కింద పడేసి మృతికి కారణమవ్వడం దారుణమన్నారు. వారిని శిక్షించాలని సంఘం అధ్యక్షుడు దశరత్ డిమాండ్ చేశారు.

# పెరటి కోళ్ల పెంపకానికి ప్రోత్సాహం

**పశు సంవర్ధక శాఖ జేడీ రామారావు రాథోడ్**



సంగారెడ్డి రూరల్: లబ్ధిదారులకు పెరటి కోళ్లను అందజేస్తున్న జేడీ

**సంగారెడ్డి రూరల్:** గ్రామాల్లో లబ్ధిదారులకు పెరటికోళ్ల పెంపకం కోసం ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని పశు సంవర్ధక శాఖ జేడీ రామారావు రాథోడ్ తెలిపారు. శుక్రవారం కంది మండల పశు సంవర్ధక శాఖ కార్యాలయం ఆవరణలో స్థానిక లబ్ధిదారులకు సబ్సిడీపై పెరటికోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ పెరటికోళ్ల పెంపకానికి మొత్తం యూనిట్ ఖర్చు రూ. 4,500 కాగా రూ. 3,690 ప్రభుత్వం సబ్సిడీ కల్పిస్తుందని చెప్పారు. లబ్ధిదారులు కేవలం రూ. 810 మాత్రమే కట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కాగా త్వరలోనే పెరటికోళ్లను అందజేయడమే కాకుండా వాటి రక్షణ కోసం నైట్ షెల్టర్లను కూడా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ఇర్ఫానోద్దీన్‌సిద్ధిఖీ, అటెండర్లు ఇక్బాల్, గోపాలమిత్ర సత్యనారాయణ పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**సదాశివపేట:** పశువులకు వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రామారావు రాథోడ్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లిలో ఆకస్మిక పర్యటన చేశారు. గ్రామంలోని పశువులకు గాలికుంట వ్యాధి నివారణ మందులను వేశారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ రైతులు తమ పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. రైతులు తమ పశువులను ఎప్పటికప్పుడు గమనించి అనుమానం వస్తే పశు వైద్య అధికారులను సంప్రదించాలని తెలిపారు. సకాలంలో చికిత్సలు చేస్తే వ్యాధులను నివారించవచ్చున్నారు. ముందు జాగ్రత్తతో గాలికుంట నివారణ టీకాలు, మందులు వేయించాలని రైతులకు సూచించారు. పాడి పశవులు బాగున్నప్పడే గ్రామాలు సిరి సంపదలతో వర్ధిల్లుతాయని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగయ్య, నిజాంపూర్ పశు వైద్యశాల జూనియర్ ఆఫీసర్ వెంకట్రామ్‌రెడ్డి, సిబ్బంది షేక్ మహమూద్, కృష్ణ, గ్రామరైతులు పాల్గొన్నారు.


సదాశివపేట: పశువులకు వ్యాధి నివారణ మందులు వేస్తున్న దృశ్యం

# జిల్లాకు ఖ్యాతి తీసుకురావాలి

**క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**


బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్


క్రికెట్ జట్లతో ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** తెలంగాణ ఏర్పడ్డ తర్వాత గ్రామీణ క్రీడాకారులను వెలికితీసేందుకే జి.వెంకటస్వామి మెమోరియల్ ద్వారా క్రికెట్ పోటీలు నిర్వహించడం హర్షణీయమని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో టీటీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో దేశం గొప్పస్థానం సంపాదించిందని, జి.వెంకటస్వామి మెమోరియల్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా క్రికెట్ క్రీడలు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. గెలుపు అందరినీ వరించదని, క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు నిరుత్సాహపడకుండా ఉత్సాహంగా క్రికెట్ ఆడి జిల్లాకు ఖ్యాతిని తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం బ్యాటింగ్ చేసి ఎమ్మెల్యే క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల నర్సింహులు, టీఆర్ఎస్ కంది మండల అధ్యక్షుడు చిల్వరి ప్రభాకర్, ఎంపీటీసీ చక్రపాణి, నాయకులు జలాలోద్దీన్‌బాబా, రాంరెడ్డి, కసిని విజయ్‌కుమార్, పిట్టల రమేశ్, ప్రదీప్‌యాదవ్, యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ, క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనాథ్, రాజేందర్‌రెడ్డి, కోచ్‌లు ఖలీల్, చంద్రమౌళి, ఎంపైర్స్ ప్రసన్నరాజ్, సత్యనారాయణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వ్యవసాయరంగంలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

**జిల్లా వ్యవసాయ అధికారిణి శైలజ**

**హత్నూర:** వ్యవసాయరంగంలో యాజమాన్య పద్ధతులు పాటించడంవల్ల రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారిని శైలజ సూచించారు. శుక్రవారం హత్నూర మండలం బడంపేట శివారులో సర్పంచ్ బుచ్చిరెడ్డి సాగుచేసిన కంది పంటను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజురోజుకూ వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా రైతులు అధునాత పద్ధతులు పాటించాలన్నారు. ముఖ్యంగా రైతులు సేంద్రియ పద్ధతిలో పంటలు సాగుచేయడంవల్ల భూసారం దెబ్బతినకుండా ఉండటంతోపాటు మంచి పోషక విలువలు కలిగిన పంటలు పండించవచ్చని సూచించారు. ప్రస్తుత రబీ సీజన్‌లో రైతులు జనవరి 10 వరకు వరినాట్లు పూర్తిచేయాలని తక్కువ కాలంలో చేతికందే వరిపంటలో అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. కాగా గత ఖరీఫ్ సీజన్‌లో పత్తిపంటను తగ్గించాలని విస్తృత ప్రచారం నిర్వహించినప్పటికీ రైతులు పత్తిపంటసాగుపై మొగ్గుచూపారని దీంతో కొన్నిచోట్ల రైతులు ఆశించనస్థాయిలో పంట దిగుబడి పొందలేకపోయారని తెలిపారు. కాగా సర్పంచ్ బుచ్చిరెడ్డి సాగుచేసిన కందిపంట బాగుందని ఎకరాకు 12 క్వింటాళ్లవరకు దిగుబడివచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు ఎప్పుడూ ఒకేరకమైన పంటసాగుచేయకుండా ఆయా రకాల పంటలు సాగుచేయాలని సూచించారు. ఆమె వెంట ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్, ఏఈవోలు నర్సింహులు, వినీత, ప్రతాప్, సర్పంచ్ బుచ్చిరెడ్డిలు ఉన్నారు.